# శిష్యులనుగా చేయుటకు సాహసించుము: విశ్వాసులను తీర్చిదిద్దుటలు

## అనుభవపూర్వక సంగతులు - కార్యక్రమం 1.

**అనౌన్సర్:** మీరేమి ఆలోచిస్తున్నారో అదే ముఖ్యమైన విషయము. యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పీయన్సు, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు? నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి? దీనికి జవాబు చెప్పే అతిధి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చికి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు. మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి? ఈ అంశాలను నేటి జాస్ ఆంకేర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా కార్యక్రమానికి స్వాగతం. ఈ రోజు గొప్ప విషయాలను చెప్పనున్నాము. మీకు తెలిసినట్లుగా, మనము ఏడు బిలియనులకు మించిన ప్రజలున్న ప్రపంచములో నివసిస్తున్నాము; ఇయితే వారిలో నాలుగున్నర బిలియనుల ప్రజలకు ప్రభువైన యేసు క్రీస్తు రక్షకుడనే విషయము తెలియదు. అయితే అటువంటి వారిని ఎలా చేరుకోవాలనే ప్రణాళిక యేసు క్రీస్తే స్వయముగా కలిగియున్నాడు. మరియు దానిని ఆయన గొప్ప నియమముగా సర్వలోకమునకు వెళ్లి సర్వ జనులను శిష్యులుగా చేయుడని

అప్పగించారు. మరి మనమిప్పుడు మాట్లాడుతున్నది, దీనిని మనమెలా చేయగలము? నీవది ఎలా చేయగలవు? మరియు నేను మన దేశములోనే గొప్ప బైబిలు బోధకుని నేడు ఆహ్వానించాను, రోబి గల్లాటి, ఆయన తన స్వంత అనుభవములలో నుండి శిష్యులను చేయుటేలానో తెలియచేయనున్నారు. ఇక్కడున్న ఈయనకు 3200 సభ్యులున్న సంఘమున్నది, ఆదివారం నాలుగు ఆరాధనలను జరిగిస్తారు, అయిననో వ్యక్తిగతముగా శిష్యులను చేయుటకు ప్రాధాన్యత నిస్తున్నారు. మరియు ఏడు వారముల సమయములో ఆయన 30 మందిని శిష్యులుగా తయారు చేసినారు. వారేమి చేస్తున్నారంటే బయటకు వెళ్లి తిరిగి మిగిలిన వారిని శిష్యులుగా చేస్తున్నారు. ఇప్పుడు, రోబి, ఇప్పుడిది ప్రతివారికి వ్యక్తిగతముగా మీరు చెయ్యాలి. ఏడు సంవత్సరాల క్రితము మీకు ప్రభువంటే ఎవరోకూడా తెలియదు.

మీరు నూతన ఓర్లియాన్స్ వీధులలో నడుస్తూ వెళుతున్న భయమును కలిగించే వ్యాక్తివి. నిజానికి, మీరు నూతన ఓర్లియాన్స్ లో 290 బరువుతో, 6'6" ఎత్తుతో చూడగానే భయాన్ని కలిగించే వాడవు అవునా? మరియు నేను మీ డ్రైవరు లైసెన్స్ చూసాను, ప్రజలు మిమ్మును చూచినప్పుడు, వారికి ఎంతో భయము కలిగించేవాడిగా ఉండేవాడివి.

సరే, ఇప్పుడు పూర్తిగా భిన్నముగా కనబడుతున్నారు. యేసు మీ జీవితాన్ని పూర్తిగా మార్చివేశారు. యేసును మీ రక్షకునిగా ఎలా అంగీకరించారో మాకు వివరించామని అడుగుతున్నాను, మీరు ఉన్న పాపములలో నుండి ఆయన మిమ్మెలా విడిపించాడు. దాని తర్వాత, ఒకరు మీ ప్రక్కకు వచ్చి నిన్ను శిష్యునిగా మార్చడములోని ముఖ్యాంశము; అదెందుకు ముఖ్యమైనది; దాని తర్వాత మీరెలా ఇతరులను శిష్యులుగా చేస్తున్నారు. మీ కథను చెప్పండి.

డా. రోబ్బి గల్లాటే:   మంచిది, నేను ఒక క్రైస్తవ కుటుంబములోని పెంచబడ్డాను, నా తల్లిదండ్రులు రోమను కథోలికా సంఘస్థులు మేము ప్రతి వారము ఆరాధనకు వెళ్లేవారము. అయితే విషయమేమంటే, నేనెంత ఆచారాకునిగా ఉన్నా, ప్రభువుతో నాకు సంబంధము మాత్రము లేదు.

నేను కాలేజీ తరుపున బాస్కెట్ బాల ఆడటానికి హట్టీస్బర్గ్, మిస్సిసిపీ వెళ్లాను. మరియు మిగిలిన స్థలములకన్నా స్కాలర్షిప్ కోసమై నేను ఒక క్రైస్తవ కాలేజీ దక్షిణ బాప్టిస్టు క్రైస్తవ కాలేజీకి వెళ్లాను. కనుక నా కళాశాలలో జరిగే ప్రతి సువార్త కూడికలో నన్నే కేంద్రముగా చేయడాన్ని ఊహించండి, మీకు తెలుసా, "రోబి నశించిపోయాడు, మనము క్రీస్తు గురించి రోబికి చెప్పాలి". 1995 లో, ఒక వ్యక్తి నాదగ్గరకు వచ్చి, "రోబి నీవెప్పుడైనా బాధించబడ్డావా, మీరెప్పుడైనా శ్రమల నానుభవించావా, నీవు ప్రభువునకు మొఱ్ఱపెట్టవచ్చు, పాపములు ఒప్పుకుని, ప్రభువైన యేసు క్రీస్తుపై విశ్వాసమును నిలుపుము అన్నాడు". అప్పుడు నేను, "మంచిది, నాకవసరము లేదనేవాడిని". మీరు చూస్తే, ఆ సమయములో నేను వినోదాలు జరుగుతున్న ఇండ్లలో ఉండటానికి ఇష్టపడేవాడిని; విదులంటే నాకిష్టము; మరియు స్త్రీలపై ఇష్టము కలిగియుండేవాడిని; కనుక యేసు నా రాడారుకు చివ్వరన ఉండేవారు. నేను కాలేజీ చదువును 1998 లో ముగించాను. నా సొంత కంప్యూటర్ కంపెనీని స్థాపించాను. ప్రపంచములోనే గొప్పవాడిని కావాలనుకున్నాను. నేను ప్రపంచములోనే ఎక్కువ డబ్బుకాల పేరుకలవాడిని కావాలనుకున్నాను. అయితే 1999 నుండి పనిముగించుకుని ఇంటికి వస్తుండగా, జాస్, ఒక 18 చక్రాల - అది మరలా జరగటం నాకిష్టం లేదు, అది రావడము కూడా చూడలేదు - అక్కడనుండి సరాసరి నావైపుగా వచ్చి దాని చివర గంటకు 65 మైళ్ళ వేగంతో వచ్చి నన్ను తాకింది.

నేను కూర్చిన సీటు పూర్తిగా విరిగిపోయింది, నా సీటు బెల్టు సరిగానే ఉంచబడింది. నేను వైద్యులను దర్శించినప్పుడు వారునాతో అన్నది, "ఇంత ప్రమాదంలో మీరు తప్పించుకోవడము అద్భుతము. నాలుగు

విషయాలు చెప్పి ఇంటికి పంపించనై యున్నాము". 22 సంవత్సరాల వయస్సులో నేను ఇంటికి ఆక్సీ కొంటిన, వలియం, సోమా, మరియు పెర్కొసెట్ తో పంపించబడ్డాను. ఇప్పుడు, అసలేమీ జరిగిందో మీరు ఊహించుకోవచ్చు. నేను ప్రతి 4- 6 గంటలకు నొప్పులకు మందులు తీసుకోవడం ప్రారంభించాను, కేవలము మూడు నెలల లోనే మందుల షాపులలో దొరికే మందులకు బానిసనైపోయాను. ఎత్తు పెరగాలెనే అదుపులేని ఆశయుండేది. నాకు డబ్బు సంపాదించాలని లేదు, నేను గొప్పవాడిని కావాలనుకోవడం లేదు, నాకు పొడవవ్వాలని వుందంతే.

మీ కీ కథ తెలిసినట్లుగానే, నేను ఎదగటానికి అవసరమైనన్ని మందులునాకు దొరకలేదు, కనుక ఎవరో నాకు నూతన ఓర్లియాన్స్ దగ్గర నా దగ్గరకు వచ్చి అన్నారు హెరోయిను మరియు కొకైన్ వంటివేవైనా ఒక్కసారి వాడి చూడక పోయారా అన్నారు? రోడ్డుమీదే ఇవన్నీ దొరుకుతుంటే ఎందుకని మీరు మాందులకొరకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కొన్ని నెలలలోనే నేను హీరాయినుకు మరియు కొకైనుకు బానిసైపోయాను. నేను నూతన ఓర్లియాన్స్ లో డ్రగ్గులు అమ్మటం మొదలుపెట్టాను, క్లుప్తంగా చెప్పాలంటే నేను GHB దగ్గరనుండి మారిజువానా నుండి ఎక్స్టసి బిళ్ళల వరకు అన్నిటిని అమ్మను. అవన్నీ నేనెలాటి పరిస్థితులలో ఉన్నానని సానుభూతి పొందటానికి చెప్పపడం లేదు, కాని వాటి నుండి ఎంత దూరముగా దేవుడు నన్ను తీసుకువచ్చాడో తెలియచేస్తున్నాను.

ఆ మూడు సంవత్సరాల కాలంలో, 2000 నుండి 2003 వరకు, నేను మత్తు అదార్థాలు మరియు మందు అలవాటుతో నా స్నేహితులలో ఎనిమిదిమంది చనిపోయారు; మిగిలిన ఆరుగురు జైలులో వేయబడ్డారు. ఆ సమయమంతటిలో నేనొక్కడినే మాత్రమే వదిలివేయ బడినాను. నాకు రెండు రిహెబిలిటేషను చికిత్సలు చేయించారు ఎందుకు నేను రెండిటి దగ్గరకు వెళ్ళానంటే నేను నా సొంతముగా, నా బలముచేత నా శక్తిచేత

చేసుకోడానికి ప్రయత్నించుట వలన. అప్పుడు నాకర్ధమయింది నాపైన నేను ఆనుకొనినప్పుడు, నేను బొత్తిగా ఓడిపోతున్నానని. ఐతే చివరికి 2002 నవంబరు 12 న, ఇప్పటికి కేవలము ఏడున్నర సంవత్సరాల ముందు, నేను మోకాళ్లపై కూర్చున్నాను. అది ఒక మందిరములో కాదు, అది ఉజీవ సభలో కాదు. నిజానికి అప్పటికి కొంతకాలంగా నేనసలు మందిరానికి వెళ్ళలేదు. అప్పుడు నేను ప్రభువునకు మొరపెడుతూ బిగ్గరగా చెప్పాను, "ప్రభువా, నేను నిజమైనవాడివైతే, నీవు సర్వలోకానికి దేవుడవైతె, నేనున్నా ఈ పరిస్థితినుండి నన్ను రక్షించుము... " ఆ సమయానికి నా దగ్గర జాస్, నా దగ్గర కేవలము 180 డాలర్లు మరియు కొంత హీరాయిను మరియి కొకైనుతో పాటుగా. దానర్ధమేమిటో మీకు తెలుసా, నేను ప్రతి రోజు లేచిన వెంటనే, బతికుండటానికి నేను దానిని వేసుకుని యుండాలి. నేను ప్రభువుకు మొఱ్ఱపెట్టి అన్నాను, "నీ బానిసత్వమునుండి నీవు నాన్నను విడిపిస్తే, ఇక నా జీవితములో మిగిలిన దినములన్ని నీ పరిచర్యకై సమర్పించుకుంటాను".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, ఆ సమయానికి, నీ సమస్తాన్ని కోల్పాయావు. నీ ఇంటిని కోల్పోయావు, నీకున్న సమస్తాన్ని కోల్పోయావు, మీ నాన్న దగ్గర కూడా కొంత డబ్బు దొంగిలించి యుంటావు.

**డా. రోబ్బి గల్లాటే:** అవును, నా పరిస్థితి చాలా దారుణంగా ఉంది, నా దగ్గర ఉన్న వారందరినుండి, నాకు సహాశ్రయించిన వారందరి నుండి ఇంకా కచ్చితంగా చెప్పాలంటే నా తల్లిదండ్రులు నుండి, మా నాన్న దగ్గరే నేను 15 వేల డాలర్లు దొంగిలించాను. నేనతని పర్సులోనుండి క్రెడిట్ కార్డును దొంగిలించి అతనికి తెలియకుండా దాని పాస్వర్డ్ గుర్తించుకుని అతని కాతాలోనుండి డబ్బులు దొంగిలించేవాడిని. అప్పుడు వారు ఇంటిలోనుండి నెట్టివేశారు. మా అమ్మ నాకు ఫోన్ చేసి చెప్పిన విషయాన్ని నేనెప్పటికీ మర్చిపోలేను, ఆమెమందంటే, "రోబి, ఉహ్, నీవు చేసింది మాకు తలిసిపోయిందని నీవు తెలుసు కోవాలి. మీ న్నాన్న చాలా కోపంగా ఉన్నారు. నాకెంతో విసుగుగా అనిపించింది. మరలా ఇంకెప్పుడూ మా ఇంటికి రాకు అంది".

ఏదిఏమైనా, క్లుప్తంగా ముగించడానికి, నేను నా జీవితమును ప్రభువైన యేసు క్రీస్తుకు సమర్పించుకుని 24 గంటలు క్రీస్తుతో సమయం గడిపిన తర్వాత. తరువాతి రోజు, నేను నా తండ్రి దగ్గరకు వెళ్లి అన్నాను, "నాన్న, దేవుడు బోధించడానికి నన్ను పిలిచాడు నేను పరిచర్యకై వెళుతున్నా". అప్పుడు మా నాన్న నావైపు చూచి అన్నాడు, "కుమారుడా, ఒక యాజకునిగా ఉండి ఒక రోజున ఎలా పెళ్లి చేసుకుంటావు? అన్నాడు". అప్పుడు, "లేదు నాన్న, యాజకునిగా కాదు". అన్నాను. దేవుడు నా జీవితములో పనిచేయడం ప్రారంభించాడు.

కాని తరువాత ఆరునెలలో నాకు జరిగింది అనేక నూతన విశ్వాసులు చాలా మందికి కూడా జరిగే యుంటుంది: నేను సందిగ్ధంలో ఉన్నాను, బైబిలెలా చదవాలో నాకు తెలియదు, ప్రతిరోజు బైబిలు చదవాలన్న సంగతి నాకు తెలియదు, వాక్యాలను ఎలా కంఠస్థము చెయ్యాలో నాకు తెలియదు, ఎలా ప్రార్థించాలో నాకు తెలియదు. ఈ ప్రార్థనలు మునుపటి నుండే నేను నేర్చుకున్నాను, కాని ప్రభువు నాతో మాట్లాడేంతటి సంబంధమును నేను పూర్తిగా సంపాదించుకోలేదు. కనుక కొంతకాలం నేను ఇలానే ఉన్నాను. అయితే మందిరములో ఒకరు నాదగ్గరకు వచ్చి అన్నారు, "రోబి, నీవు తిమోతిలా ఉన్నావు. నీకు పౌలు కావాలి అపోస్తులుడైన పౌలు కావాలి అన్నారు". అంతకు ముందు నేను పౌలు గురించి బైబిలులో విన్నాను కాని అప్పుడే చదవటం ప్రారంభించాను. దాని తర్వాత, ప్రార్థించుట ప్రారంభించాను. కొన్ని నెలలు నేను ప్రార్థించాను. అయితే ఒక రోజున నేను ఆరాధనలో కూర్చుని యున్నప్పుడు బర్మింగ్హామ్ సంఘు పాస్టరుగా ఉన్న డేవిడ్ ప్లేట్ అనే వ్యక్తి నాదగ్గరకు వచ్చి అన్నాడు, "రోబి,వారంలో ఒకసారి బైబిలు అధ్యయన తరగతులకు, ప్రార్థించుటకు మరియు వాక్యాలను కంఠస్థము చేయడానికి వస్తావా అన్నారు." అందుకు, "డేవిడ్, నేను తప్పకుండా వస్తానన్నాను". అప్పుడతడు, "దానికొరకెందుకు కెందుకు ప్రార్థించకూడదు అన్నాడు". అందుకు నేను నేను ఇప్పటికే ప్రార్థిస్తున్నాను ఎప్పుడు కలుసుకుందా మన్నాను? కనుక ప్రతి వారం కలవడం ప్రారంభించాము.

మరియు, జాస్, ఆయన తర్వాతి ఆరు నెలలో నాతోనే సమయమంతా గడిపి నాలో తనకున్న బైబియాలు జ్ఞానమంతటిని నింపేసాడు. దాని తర్వాత తరువాతి సంవత్సరము ప్రారంభములో నేను టిమ్ లాఫ్లెర్ అనే వ్యక్తిని కలుసుకున్నాను. టిమ్ గారు నికోల్స్ స్టేట్ యూనివర్సిటీ కెంపసులో పనిచేసేవారు, మరియు ఆయన ఆ కెంపసులో గడిచిన 20 సంవత్సరాలలో అనేకులను అభివృద్ధి చేసి శిష్యులుగా ఆయన నన్ను ఒక సమావేశముకై న్యూ మెక్సికో లోని గ్లోరైటా కు తీసుకు వచ్చాడు. తరవాతి మూడు నెలలో ప్రతి రోజు ఉదయం మరియు రాత్రి ఆయన నాకు నేర్పించారు. కనుకనే ఏడున్నర సంవత్సరాల తర్వాత ఇక్కడ ఉన్నాను. నేను శిష్యరికం కొరకంత ఆసక్తి కలిగియుండటానికి కారణము నేను శిష్యరికము లోనుండి వచ్చిన వాడను కనుకే. నేనెలాంటి వాడనో దానికి ఫలితముగా, నేనిప్పుడు ఉన్నది ప్రజలు నా జీవితములో నేర్పించిన వాటి ఫలితము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది. మీదగ్గర అద్భుతమైన విషయమున్నది, ఇక్కడ అప్పుడప్పుడు తప్పకుండా దానిని మేము గుర్తుచేసుకుంటాము. కాని నా ఉద్దేశములో ఈ కార్యక్రమాన్ని ఇంటిలో ఉండి చూస్తున్న వారందరికీ ఇది ఒక ఆచరణాత్మకమైన విషయముల ఉండాలనుకుంటున్నాను, సరేనా? ప్రజలందరికీ గొప్ప నియమమును గురించిన విషయాలు తెలుసు. మీకు తెలుసా, యేసు ఒక గొప్ప మాటను చెప్పాడు, "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది". దానికి ఆయన తాను దేవుడనని చెప్పుకుంట్లుగానే అర్థము సరేనా? ఆయన పరలోకమునకు అధికారి మరియు భూమికి అధికారి. ఆ అధికారముతోనే అంటున్నాడు, "వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి;" సరే, ప్రజలకిది అర్థమయింది.

అయితే సంఘ సభ్యులను గురించి ఆలోచించండి- నేను కూడా వారిలో ఒకరిని- వారికి ఈ ఆటలో చేరాలనే ఆశ ఎంత మాత్రమూ లేదు. "ప్రభువా, నేను ప్రయత్నిస్తానని" నేను చెప్పే పరిస్థితికి వచ్చినప్పుడు. ఇది రక్షించ

బడటం కంటే కష్టమైనది, సరేనా? మీకు తెలుసా, రక్షించ బడతామంటే మీ చేతిని బయట పెట్టి "యేసూ, నాకు నీ ఉచిత బహుమానం కావాలి మరియు నా పాపములు క్షమించబడాలి, మరియు నీతో వ్యక్తిగత అనుభవము పొందుకోవాలనుకుంటున్నానని" చెప్పడము వంటిది. కాని ప్రక్క వారికి ఒకవిషయాన్ని చెప్పాలంటే నా గౌరవముకు భంగము కలిగేదిగా ఉందనుకున్నాను. నేను ప్రభువుతో "సరే, నేనిది చేస్తాను, కాని మీకొకటి చెప్పనా, ప్రభువా, నేను దీనికి సరైన వాడను కాను. నాకు సమాదానాలు తెలియవు, నేను ప్రసంగికుడను కాదు, నేను ఆరాధనలో బోధించలేదు, నేను సండే స్కూల్ టీచరును కాదు, ఇదెలా చెయ్యాలో నాకు తెలియదు. ఇదేమవుతుందో నాకు తెలియదు, కాని నన్ను ప్రయత్నించమని అంటే, ఇది చేస్తాను అన్నాను". నేనలా ప్రారంభించాను మరియు నా జీవిత మంతటిలో, ముప్పై సంవత్సరాలుగా టెలివిజను కార్యక్రమాలను చేయటము దేవుడు నన్ను ఉపయోగించు కోవడము చాలా కష్టమన్న నిర్ణయము నుండే వచ్చాయి.

సరే? కాని నేనా నిర్ణయం తీసుకున్నాను. ఇప్పుడు, తాము కూర్చున్న బల్లపై నుండి లేచి ఇతరులకు నేర్పించే లేక తర్ఫీదునిచ్చే మరియు శిష్యులగుటకు వారిని ప్రోత్సహించు క్రియను ఒక సారి ప్రయత్నించాలనుకునే వారిని మీరెలా ప్రోత్సహిస్తారు?

**డా. రోబ్బి గల్లాటే:** అవును, ఇది గొప్ప ప్రశ్న. అనేకులకు శిష్యులుగా చేయుడనిబాధ్యతను గురించి తెలుసు. మత్తయి సువార్తలో, మీరు ముందు చెప్పినట్లుగా, మత్తయి 28:19, యేసు చెప్పినది, "వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి;" ఇది ఒక ఆజ్ఞ, కనుక మనము వెళ్ళుటకు ఆజ్ఞాపించబడినామని తేలుస్తుంది. కాని రెండవదిగా, ఆ ఆజ్ఞ చివరిలో, యేసు ఒక వాగ్ధానము నిస్తున్నాడు. ఆయనంటున్నాడు, "నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను." కనుకనే, ఆసక్తికర అంశమేమంటే, మీరెప్పుడైతే శిష్యరికపు అనుభవములోనికి వస్తారో, అది నీవు మరియు మరిద్దరు లేక

ముగ్గురు కాదు, అది నీవు మరియు ఇద్దరు లేక ముగ్గురు మరియు ప్రభువు ఉండుట. ప్రభుని సన్నిధి అక్కడ ఉన్నది మరియు ఆయన క్రియ అంతటిలో నిన్ను కలుసుకుంటాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, నా ఉద్దేశము, ప్రజలకు నేను చెప్పాలనుకుంటున్న విషయాలలో అదొకటనుకుంటా, ఇది ప్రారంభించినప్పుడు నేనది అర్థము చేసుకోలేదా, మరియు నాకీ సమస్య లన్ని ఉన్నవి నాకేమి చెప్పాలో తలియటం లేదు, నాకు తెలియదు, మీకు తాలుసా, ప్రజలు నన్నడగనైయున్నవి ఏమిటి మరియు అప్పుడు నేనేమి చెయ్యాలి. కాని నేను ప్రారంభించాను. కాని నేను మనుష్యులను కలవడం మొదలు పెట్టినప్పుడు మేము కేవలము వచనాలు చదివి ప్రార్థించడం ప్రారంభించాము, అప్పుడు గొప్ప నియమముతో చివర వచ్చిన వాగ్ధానాన్ని నేను అర్థము చేసుకోలేదు, అదేమంటే, "సదాకాలము మీతో కూడ ఉన్నాను", నీ క్రైస్తవ జీవితములో క్రీస్తు కనిపించాలని అనుకుంటున్నావా, సర్వేలో కనుగున్నా విషయాలేమంటే అనేకులా క్రైస్తవ జీవితాలు వెనకకు పోతూ కడాలిక లేనట్లుగా ఉందనుకుంటున్నారు, వారికి నిజమైన సంబంధము లేదు, వారికున్న సంబంధము నిజమైనది కాదు. మీరది నిజముగా కావాలనుకుంటే, ఇతరులను కలుసుకుని వారిని ప్రోత్సహించడం ప్రారంభించండి. మరియు నేను చూసినదేమంటే, ప్రార్థించడము నామట్టుకు ఒక విషయము, కాని నా స్నేహితుడు లేక స్నేహితుల ప్రార్థన విన్నప్పుడు, అది నాకేదో చేస్తుంది.

డా. రోబ్బి గల్లాటే: అవును.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : దేవుడు నాతో మాట్లాడుతున్నాడు. మనము వచనములను చదువుతున్నప్పుడు, వారు వచనాలను చదివి "అవును, మన జీవితములో దీనిని కచ్చితంగా అనుకరించులాగున చేసుకుందామని" చెప్పినప్పుడు, అవి నాకొకటి చేసినవి. కనుక పరిశుద్ధాత్మ, స్వయంగా

దేవుడే, ఆ సభలలో నాకు చూపించి మరియు ఇతరులకు నేను బోధించేప్పుడు నాకు నేర్పిస్తున్నాడు. మరియు జరుగుతున్న వాటిలో ఇది ఒకటి. నేను నేర్చుకున్న మొరాకో విషయమేమంటే నేను ఎప్పుడూ ఊహించనంతటి గొప్ప ప్రోత్సాహము. దేవుడు ప్రార్థనలకు జవాబులిచ్చుటలోని నిజరూపము ఏమంటే, దీనిని మనమిప్పుడు చర్చించనున్నాము, వాటిలోని ఒక విషయమేమంటే ప్రార్థన. మనము కలిసి ప్రార్థించినప్పుడు యేసు చెప్పినది, "ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడి నానామమున వారి మధ్య నేనుందును". మంచిది, అది నిజమని నేను చెప్పగలను, మరియు దేవుడు ప్రార్థనకు జవాబిచ్చును. ప్రజలు వచ్చి నన్నడుగుతో, "వినండి, మా అమ్మ నిన్నటి రాత్రి ఆత్మ హత్య చేసుకోవాలనుకున్నారు. మనము ప్రార్థించినప్పుడు దేవుడు ఆమె మనస్సు మార్చునని అనుకుంటున్నారా?" అని అడిగినది నాకు గుర్తొస్తుంది. నేను దానిగురించి ఆలోచించాలి. అటువంటి సమస్యను తీర్చగలిగినంత సామర్థ్యము దేవునికి ఉందా?

మీకు తెలిసినట్లుగా, "నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును" నాని యిర్మీయా 33 లో చెబుతున్నాడు. "అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును" నేనీ వచనప్పుడు అనుకున్నాను, "దేవా, నీవు నిజముగా చేస్తావా?" మరియు నేనంటాను, "మనము ప్రార్థించనున్నాము, నేను నీకు సహాయము చేస్తాను నీకు తోడుగా ఉంటా నాన్న దేవుని వాక్య, అవును, ఆధారముగా విశ్వసిస్తున్నాను". మరియు మేము వారి కొరకు ప్రార్థించినప్పుడు రక్షించబడిన తల్లిని గురించిన విషయాలను నేను చూచాను. మరియు మేము ఉన్నత పాఠశాలనుంచి కాని లేక కళాశాలనుంచి కాని ఎంత మంది పిల్లలను తీసుకు వచ్చినా ఆమె మా అందరికొరకు అన్నిటిని చేస్తుండేది. ఇదే మన జీవితములో కలుగ వలసిన పూర్తి మారుమనస్సు.

కాని మేము వచనములను క్షుణ్ణముగా పరిశీలించి ప్రార్ధించేంతవరకు దానిని నేను సరిగా అర్ధము చేసుకోలేదు. మనమిక్కడొక విరామం తీసుకోనున్నాము, మరియు మేమియు తిరిగి వచ్చిన తర్వాత ఇతరులను శిష్యులుగా ఎలా మార్చగలరు, మరియు దేవుడెలా ఈ విషయాలలో సహకరిస్తారు, మరియు అది మీ క్రైస్తవ జీవితముకు అదెలా ఉత్సాహాన్ని నింపుతుందో మేము చర్చించనై యున్నాము, మేము తెలియ చేస్తాము. మేము వచ్చిన తర్వాత, ఒక వ్యక్తి ఉన్నప్పుడు రోబి వంటి వ్యక్తిని ఎలా ఎంచుకున్నారని విషయమును మాట్లాడబోతున్నాము.

ఆ వ్యక్తి చెప్పినట్లుగా చెప్పడానికి ఇలాంటి వ్యక్తిని ఎలా ఎంచుకుంటారు, "హే, రోబి, మీరు అందరితో కలిసి ప్రభువు గురించిన విషయాలను చర్చించడానికి, కలిసి బైబిలు చదవటానికి మరియు ప్రార్ధించడానికి మీరిష్ట పడతారా?" మీకు తెలుసా, ఆ వ్యక్తిని ఎలా ఎంచుకున్నారు? తర్వాత మొదటిసారి సమావేశములో పాల్గున్న తర్వాత మీరేమన్నారు? భవిష్యత్తులో ఎక్కడకు వెళ్లనైయున్నామనే విషయాలు సరేనా? మనము తిరిగి వచ్చిన వెంటనే ఇతరులను శిష్యులనుగా చేయుటెలా అనే విషయాలను చర్చించనున్నాము. చూస్తూనే ఉండండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, తిరిగి వచ్చాము. మనము యేసు ఆజ్ఞ గురించి మాట్లాడుతున్నాము, "వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి;" మీరు స్నేహితులను కలిసినప్పుడు, మందిరములో మీతో నున్న వ్యక్తిని ప్రోత్సహించడం, లేక ప్రక్కింటివారిని కలిసినప్పుడో ఎలా మాట్లాడాలనేది చర్చిస్తున్నాము. మీరలా చేస్తారో, తెలుసా? మీరు నిజముగా చేయడానికి పూనుకున్నప్పుడు మీరు చేయవలసిన అనుచరణాత్మక విషయాలేమిటి? మరియు ఇక్కడ మనతో మన దేశములోనే ఒక ప్రముఖ బైబిలు

ఉపాధ్యాయుడైన రోబి గల్లాటి గారున్నారు, ఆయనిక్కడ మనకు వాటిని తెలియచేస్తున్నారు. మనమది నిజముగా ఎలా చేశామనేవాటిని గురించిన కొన్ని విషయాలను తెలుసుకుంటున్నాము. మరియు, రోబి, ఒక్కాసారి మీరు ఈ ప్రక్రియలో పాల్గొనుటకు ఇష్ట పడితే, మీకు ఏమి చెయ్యాలో తెలియక పోయినా మీరు యేసు యేసు ఆజ్ఞకు విధేయత చూపినట్లే. అది మాట్లాడుకుందాము: మీరెలా ప్రారంభిస్తారు? ఎలా మొదలుపెట్టాలనేది కూడా మీకెలా తెలుస్తుంది? ప్రోత్సహించడానికి లేక శిష్యునిగా చేయడానికి ఒక వ్యక్తిని ఎలా ఎంచుకుంటారు?

**డా. రోబ్బి గల్లాటే:** అవును. ఇది ఆసక్తికరం. మనము కచ్చితంగా మన ఉదాహరణగా యేసును తీసుకుంటాము. మరియు యేసు ప్రార్థనతో ప్రారంభించారు. తనను వెబడించనైయున్న, సేవించనైయున్న, తనతో నివసించనున్న పన్నెండు మందిని ఎంచుకొనుటకు ముందు కొండపైకి వెళ్లి అక్కడా ప్రార్థించారు. శిష్యులుగా చేయుటకు ఇష్టపడే వ్యక్తికి నిజముగా ఈ ప్రక్రియను ప్రారంబించాలను వానికి ప్రార్థించడము చాలా ముఖ్యము, "దేవా, నేర్చుకోవాలనే ఆసకలిగిన వ్యక్తులను నాయొద్దకు పంపండి". శిష్యులుగా చేయడానికి ఉండవలసిన ఒక ముఖ్యమైన అంశమిది. నేర్చుకోవాలనే ఆయాశాఖల వారితో నీవు పనిచేయగలవు. మరియు ఇది "శిష్యుడు" అనే మాటలోనుండి వచ్చింది.

ఆసక్తికర విషయమేమంటే శిష్యుడనే పదము బైబిలులోని సువార్తలలో 238 సార్లు వాడబడితే మొత్తం నూతన నిబంధనలో 269 సార్లు వ్రాయబడింది అయితే క్రైస్తవులనే పాదముతో పరిశీలిస్తే అది కేవలము మూడు సార్లు మాత్రమే వ్రాయబడింది. కనుక ప్రజలను నేనడుగుతున్న ప్రశ్న, "యేసు దేనికొరకు ఎదురుచూస్తున్నారా, క్రైస్తవులా లేక శిష్యుల కొరకా?" కనుక సమాధానమేమంటే శిష్యులు.

శిష్యుడనే పదము చాలా ఆసక్తికరమైనది, ఎందుకంటే ఈ పదము "పనివాడికి", "నేర్చుకొనువానికి" మరియు ఎదగాలి అభివృద్ధి చెందాలని ఆసకలిగిన వ్యక్తికి ఉపయోగించబడుతుంది. కనుక ఇదే మొదటి ఉండవలసిన అర్హత. మీరొక వ్యక్తితో "మీరు ఎదగటానికి లేక నేర్చుకోడానికి ఇష్టపడుతున్నారా?" అనడగండి. ఇప్పుడు, మీరడి చేయరు. నేను కష్ట ముతో నేర్చుకున్నాను. నేను 30 సంవత్సరాల వానిగా ఉంది 50 లేక 60 సంవత్సరాల వారితో ఈ మాటలు చెప్పడము కష్టముగా అనిపించేది, "నేను నిన్ను నా శిష్యునిగా చేయటానికి ఇష్టపడుతున్నారా?" అలా చేయడము మంచిది కాదనుకుంటాను, ఎందుకంటే వాళ్ళు, "మంచిది, నీవునాకు ఏమి నేర్పించనున్నా వంటారు". మంచిగా దానిని చేయడము ఇలా చేయడా మనుకుంటాను, "కలిసి బైబిలును నేర్చుకోడము మీకిష్టమేనా? దేవుని వాక్యమును కలిసి చదవటం మీకిష్టమేనా? ఒకరికి ఒకరు ఉత్తరవాదులుగా ఉండటం లేక వాక్యమును కంఠస్థము చేయడము, లేక కలిసి ప్రార్థించడానికి మీకు ఇష్టమేనా?" అప్పుడు అనేకులు దానికి ఇష్టపడటాన్ని గమనించాను. మీరలా అడిగినా వారు చేయడానికి ఇష్టపడతారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇలాంటివారనేకులు ఉన్నారు, రోబి. నా ఉద్దేశము, ఇది చేయడము కష్టము కాదు. ఇది కష్ట మనుకుంటారు, కాని అన్ని స్థలములలోను ప్రోత్సాహము కావలసిన వారనేకులు ఉన్నారు. మంచిది. మీరు వారిని అడిగినా కూడా వారు చెబుతారు. వారు రావడానికి ఇష్ట పడక పోతే అప్పుడే చెబుతారు. కాని రావడానికి చాలా మంది ఇష్ట పడుతున్న వారుంటారు, వారు రహస్యముగా కొన్నిటిని ఇతరులకు చెప్పడానికి ఇష్టపడుతుంటారు, వారు పాస్టరు కానటువంటి వారి దగ్గర నుండి దేవుని వాక్యములోనుండి వారి కొరకు కొంత ఉపదేశము కావాలని ఇష్టపడుతున్నారు.

వారు సంఘములోని సామాన్యులు ప్రభువు బాగా ఎరిగిన వారితో మాటలాడటానికి ఇష్ట పడుతుంటారు. మీకు తెలిసినట్లుగా లేక నాకు తెలిసి నంతవరకు కొందరు సామాన్య విశ్వాసులుంటారు వారిని ప్రార్థించమని అడిగితే చక్కగా నీకొరకు ప్రార్థిస్తారు. మరియు మీకు మరలా ఎప్పుడు, మీకు తెలుసా, సమస్య ఎదురైనా వారితో తిరిగి ప్రార్ధినచేయించు కోవాలని పిస్తుంది. మీరు వ్యక్తుల దగ్గరకు వెళ్లి వారిని నీవు ప్రోత్సహించాలనుకుంటున్నావని, వారిని శిస్యులనుగా చేయాలనుకుంటున్నానని అంటే రాడానికి ఇష్టపడతారా? అలంటి వారంటారు, "వస్తాము". ఇప్పుడు ఒకవ్యక్తి మీకు వస్తానని చెప్పి మీరు చచ్చిపోయేంతగా భయపెట్టా డనుకుందాము, సరేనా. వారినెక్కడ కలుసుకోవాలో ఎలా నిర్ణయించుకుంటావు? వారిని కలిసిన తర్వాత వారితో చెప్పే మొదటి విషయము ఏమిటి?

**డా. రోబ్బి గల్లాటే:** అవును మంచి ప్రశ్న. మందిరముకు బయట కలవడం మంచిదంటాను. నేనిలా చెప్పడానికి కారణమేమంటే యేసు శిష్యులకు బోధించడానికి ఎప్పుడూ సమాజమందిరములో కలుసుకోలేదు. ఆయన ఒక రబ్బీ గా అలా చేసియుంటారనుకుంటారు కాని అలా చేయలేదు. ఆయనెప్పుడూ వీరిని ప్రపంచములోనికి తీసుకువెళ్లారు. కనుక నేను శిష్యరికము నేర్పిస్తున్న ప్రజలకు ఇచ్చే సలహా, "మందిరములో కలుసుకోవద్దు. ఏదైనా రెస్టారెంటులోనో; ఏదైనా కాంప్లెక్ లోనో; వ్యాయమ శాలలోనో, ఒక బల్లదగ్గరో లేక ఒక సమూహములోనో కలుసుకోమంటున్నాను". ఇదేమి చేస్తుందంటే, అది వారి సౌలభ్య స్థితినుండి బయటకు తెస్తుంది. మీకు తెలుసా, వారు అప్పుడు రెస్టారెంటులో బైబిలు చదవడము పర్లదు; అందరి మధ్యలో ప్రార్థించవచ్చు; అని ఆలోచించేలా చేస్తుంది అప్పుడు వారు తమ సౌలభ్య స్థలములోనుండి బయటకు వస్తారు. అనేక సార్లు ప్రజలు నన్నడిగే ప్రశ్న, ఎంత ఎక్కువ సార్లు మేము కలవాలి? వారములో ఒకసారి కలిస్తే సరిపోతుందా? లేక వారంలో రెండుసార్లు మేము కలవాలా? వారికి నా సలహా - దీనిలో ఇది ఇలానే చెయ్యాలనే

నియమేమీ లేదు- కాని వారములో ఒకసారి కలవడము మంచిదని నా ఉద్దేశము. అయితే వారములో ఒక్కసారైనా కలవడము ముఖ్యమైనది. మీరు దానికన్నా ఎక్కువ సార్లు కాలవ వచ్చు కానీ వారమునకు ఒకసారి మంచిదనుకుంటున్నాను, ఎందుకంటే మీరు మాట్లాడుతున్నది పూర్తిగా అర్ధము చేసుకోడానికి వారికి సమయము లభిస్తుంది. ఇప్పుడు, వారు నాకు ఎప్పుడూ ఫోన్ చేస్తూనే ఉంటారు, ప్రజలు మీకు ఫోన్ చేస్తున్నట్లుగానే, కనుక ఇది వారమునకు ఒకాసారనే ఒప్పందం కాదు, ఇది అన్ని సమయములకు చెందిన ఒప్పందం, అక్కడ నాకు ప్రార్ధన కొరకు ఫోన్ చేస్తారు, మరియు వాక్యములోని ప్రశ్నల కొరకు ఫోన్ చేస్తారు. కనుక వారముకు ఒకసారి కలవడం మంచిది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును. నేను యూనివర్సిటీలో ఉన్నప్పుడు, ప్రతిరోజు ఉదయము ఆరుగంటలకు శిష్యులుగా తర్ఫీదిస్తున్న వారినందరినీ కలుసుకోవడము కుదురుతుందని కనుగున్నాను. రెస్టారెంటు కలిగిన ఒక వ్యక్తిని నేనడిగాను అతని రెస్టారెంటులో ఉపయోగించని ఒక గది ఉన్నది, నేనతనితో, "మేమెక్కడికి వచ్చి ప్రతి రోజు ఉదయము అల్పాహారం తింటాము నీకేమైనా ఇబందువుతుందా?మాకు కొద్దిగా ఏకాంత స్థలము దొరుకుతుందా? అనడిగాను". అప్పుడతడు, సమస్యేమీ లేదన్నాడు. అతనన్నాడు, "వ్యాపారము చేసుకోడానికి నాకెంతో ఉపయోగపడుతుంది". కనుక, మాకా అందమైన గది దొరికింది. నేను ఉదయమే 5 గంటలకు లేచి చికాగోలో కారు నడుపుకుంటూ వెళితేనే 6 గంటల కక్కడికి చేరుకుంటాను. అక్కడ మేము 6 నుండి 7 గంటల వరకు ఉండి తిరిగి తరగతులకు వచ్చేవారం. మరియు నా ఉద్దేశములో ఉదయమే లేవడము నాకు కష్టమైన విషయము. కాని ఒక విషయము చెప్పాలంటే, ఆ ప్రజలతోటి ఆ గంట సమయము, మీకు తెలుసా- ఒక వారములో మూడు సార్లో లేక ఎక్కువసార్లు కలిసేవారము - మా జీవితములో ముఖ్యమైన అంశము, ప్రభువుతో ఎదుగుతున్న విషయాలలో, ఒకరికి ఒకరు ఉత్తర వాదులుగా ఉన్నారు. ఇప్పుడు,

దానినెలా పెట్టుకోవాలో అనే వాటిని గురించి మాట్లాడుకుందాము. మీరెలా చెబుతారు, "నీకు నేను ఉత్తర వాదిగా ఉండాలి మరియు నాకొరకు మీరు ఉత్తర వాదులుగా ఉండాలి". మరియు మరది ఎలా పనిచేస్తుంది?

**డా. రోబ్బి గల్లాటే:** అవును, శిష్యరికములోని ప్రక్రియలో అతి ముఖ్యమైన విషయము ఉత్తర వాదులుగా ఉండుట. ఉత్తర వాదులుగా ఉండటమంటే, అనగా, కఠినమైన ప్రశ్న అడగటానికి నీవే ఇతరులకు అవకాశమిస్తున్నావు. మీరు అలవాటుగా చేసే పాపము కలిగియున్నారా? మీ వివాహములో సమస్యలున్నవా? అభివృద్ధి చెందుతున్నావా? దేవుని వాక్యమును చదువుతున్నావా? వాక్యములను కంఠస్థము చేస్తున్నావా?కనుక లెక్క చెల్లించుటనేది శిష్యరికపు ప్రక్రియలోని అతి ముఖ్యమైన విషయము. బాధ్యతగా ఉండుట చిన్న విషయాలలో సరిగానే ఉంటున్నట్లుగా అనిపిస్తుంది, ఎందుకంటే కొందరంటారు, "మంచిది, సమూహము ఎంత పెద్దదిగా ఉండాలి? అది ఐదురుగా ఉండాలా లేక పదిమందా?" నేను నాలుగురుకన్నా ఎక్కువ కాకూడదన్నట్లు నేను కనుగున్నాను - నీవు మిగిలిన ముగ్గురు. నీవు మిగిలిన ఇద్దరు ఉండుట చాలా మంచిది. ఒకరితో ఒకరుగా ఉండటము నేను చెప్పను. దానికి గల కారణమేమంటే, ఒక్కరే ఉన్నట్లయితే, నీవు, శిష్యులను చేయువాడవుగా, ప్రశ్నలు వస్తూ ఉండులాగున నీకు అనిపించాలి, అది దాదాపుగా టెన్నిస్ ఆటలా ఉండాలి. మీరు ఎప్పుడూ అవతలి వైపు ఉన్న వ్యక్తి వైపుకు నెట్టుపైనుంచి బంతిని కొడుతూనే ఉండాలి, వారు తిగిటు కొడతారు, మరియు ఆ బంతి అలా అటు ఇటూ కదులుతున్నట్లే మీరుంచగలగాలి, ఆ సంభాషణ కొనసాగుతూ ఉండాలంటే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవును, మరొక విషయము, రోబి, ఈ విషయములో ఒక్క నిమిషము మిమ్మును అడ్డగిస్తున్నాను, ఈ విషయాలను మీరు ప్రారంభించినప్పుడు మీరు మాట్లాడటము పారంభించినప్పుడు మాటలు వాటంతట అవే వచ్చినట్లుగా నేను కనుగున్నానన్న విషయము.

ఒకే. నా ఉద్దేశము, ఇక్కడకు వస్తున్న రెండు విషయాలను గురించి మాట్లాడుకుందాము, కాని నిజముగా చెప్పాలంటే, మీరిక్కడికి వెళ్లనై యున్నారనేది ఎలా మీరు చెప్పగలుగుతారు? దాని తర్వాత ప్రతి రోజు ఎదురౌతుండే విషయాలను గురించి మాట్లాడండి.

డా. రోబ్బీ గల్లాటే: అవును, నేను శిష్యులుగా చేస్తున్న వారితో ఒక కాగితముపై కాని లేక మాటద్వారా కాని ఒక నిబంధనను నేను చేస్తాను. మనమెలా చెయ్యాలని నా నమ్మకము. ఇది నిజమైన ఒప్పందమని ప్రజలు గమనించాలి, అప్పుడే అది ఆశామాషి సమయము కాదని అర్ధమౌతుంది. ఇది ముఖ్యమైన పని. మనము దేవునితో వ్యక్తిగత సంబంధమును కలిగియుండబోతున్నాము. మన విశ్వాసముతో ఎదగ నున్నాము. కనుకనే మొదటే నేను వారికి వచ్చే 12- 18 నెలలవరకు మీరు తప్పకుండా రాడానికి కుదరనట్లైతే ఇప్పుడు ప్రారంభించడము మంచిది కాకపోవచ్చునని నేను చెప్పేస్తుంటాను. కనుక మీరు నాతో సంబంధమును ప్రారంబిస్తున్నారంటే అది తరువాతి 12-18 నెలల వరకు ఒప్పందము వంటిది.

దాని తర్వాత, తరువాతది, మేము కలిసి ప్రార్ధించుట ప్రారంభించి మేము కలిసియున్న సమయమును దీవించుమని ప్రభువును వేడుకుంటాము. తరువాత నేను క్లుప్తముగా మా సమూహమును గురించి వారికి వివరిస్తాను. అయితే నేను నమ్ముతున్న దేమంటే, జాస్, ఇదే. వారు మంచిగా ప్రవర్తించడం ఎలానో చెబితే వారు మంచిగానే జీవిస్తారని ప్రజలనుకుంటున్న ప్రపంచములో నేడు మనమున్నాము. కాని అది బైబిలు పరమైనది కాదు. దేవుడెప్పుడూ చేసేదేమంటే, వారిది నమ్మాలో నేర్పించాడు, మరియు మీ నమ్మిక సరైనదైతే, మీ ప్రవర్తన మారుతుంది. బైబిలంతటిలోనూ, పౌలు కూడా అన్ని సమయాలలో ఇదే చెబుతుంటాడు. ఆయన ఎఫెస్సీ పత్రిక మొదటి మూడు అధ్యాయాలలో దేనిని విశ్వసించాలో చెబుతున్నాడు, దాని తర్వాత ఆయన చెబుతున్నది, "నేను మీకు చెప్పియున్నాను కనుక, ఇప్పుడు మీరు జీవించవలసినది ఇలాగుననే". మంచిది,

శిష్యరికపు ప్రక్రియలో కూడా వర్తించే నియమమిదే. అందుకే మేము వేదాంత పరమైన వాటిని సిద్ధాంత పరమైన వాటిని చర్చించడం ప్రారంభిస్తాము. కనుక దీనిని విడిచిపెట్టకండి: ఈ సిద్ధాంతాలు లేక వేదాంత విషయాలు తెలుసుకోడానికి కారణము మీ తల నిండా సమాచారమును నింపడానికి కాదు; ఇది వ్యవహార శైలికి చెందినది కాదు కాని మారుమనస్సుకు చెందినది. కనుకనే, ఒక పాఠము యొక్క ముగింపులో సమయము అయిపోతున్నప్పుడు, "మనము నేర్చుకున్న వాటన్నిటి రీతిగా ఇప్పుడు మీరు జీవించాలి. మీరు నేర్చుకున్న వాటన్నిటి ప్రాకారముగా ఇప్పుడు మీరు జీవించాలని" చెప్పడము చాలా ప్రాముఖ్యము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, సమూహములో జరుగుతున్న ఈ విషయాలను గురించి మనమింకా చర్చించనై యున్నాము. మరియు నా వ్యక్తిగత అనుభవంలో నుండి నేను చెప్పగలను, "ప్రార్థించండి" మీరన్నప్పుడు, మీరు మీ సమూహములో ప్రార్థిస్తున్నప్పుడు, అప్పుడు ప్రార్థన గురించిన ప్రశ్నలను, "దీని గురించి ప్రార్థించవచ్చా?" అని అడుగుతుంటారు.

మరియు మీరు నిజ సన్నివేశములను చెబుతున్నారు, మీరిలా చేసినప్పుడు మీరు మీ సొంత అనుభవంలో నుండి దేవుడు సమూహమంతటి ప్రార్థనలకు జవాబివ్వనున్నాడని తెలుసుకుంటారు. మరియు ప్రాముఖ్యమైన విషయాలు జరగటాన్ని గమనిస్తారు. ప్రజలతో మీరు వెళ్లి సాక్ష్యమును చెప్పండని చెప్పాల్సి వస్తే మీరు కేవలము "వెళ్లి సాక్ష్యమియ్యండని" మాత్రమే చెప్పి ఊరుకోరు. "ఇలా మీరు చెయ్యాలని" మారు చెప్పాలి. మరియు మా ప్రజలలో [రతి ఒక్కరు చెప్పింది, "మేము నీతో వచ్చి మొదటి నీవు చేసేది చూస్తామంటారు".

డా. రోబ్బి గల్లాటే: అది నిజమే.

డా. జాన్ ఆంకర్ బర్గ్:   :  మరియు నేను వారితో బయటకు వెళ్ళి ఎలా చేయాలో వారికి చూపించేంతవరకు, అది వారికి కూడా జరుగుతుందని వారు నమ్మలేక పోయారు. తర్వాత నేను వారితో వెళ్ళినప్పుడు వారలా చేశారు, సరేనా, వారు చేయడాన్ని నేను చూసాను.

తర్వాత, మీకు తెలుసా, నేను యూనివర్సిటీలో ఉన్నప్పుడు నా మరొక ఫోనును ఇంటిదగ్గరే ఉంచేసాను. నిజానికి, నాదగ్గర రెండు ఫోనులు ఉన్నవి, నేను దారిలో కలిసిన వారి యొక్క ప్రత్యేక సమస్యలకు ఒక ఫోను మరియు ఇక్కడ ఉన్న సమూహములు యొక్క ఇలాంటి సమస్యలకన్నట్లుగా మరొక ఫోను కనుక ఫోను రింగయినా దానిని బట్టి ఎవరికి సహాయము అవసరమో తెలిసిపోతుంది. మరియు నేను వాటిని ఎలా పరిస్కరిస్తున్నానన్న దానికిది ఉదాహరణ.

మరియు మనమింకా వీటిని మాట్లాడనై యున్నాము. కాని ఇక్కడ ఉన్నా విషయమేమంటే, మీరిది ప్రారంభించి ఆయా పరిస్థుతులలో ప్రభువు పనిచేయులాగున వేచియుంటే అది గొప్ప సమాధానమిస్తుంది. అది మీకెంత ప్రోత్సాహమౌతుంది. బైబిలు కనుల ముందు కనబడుతుంది, దీనిని గురించి వచ్చే వారంలో చర్చించనున్నాము- శిష్యరికంలో బైబిలు యొక్క స్థానమేమిటి? ప్రార్థన నిజ రూపమౌతుంది. దీనిని కూడా మనము చర్చించనున్నాము. మీ విశ్వాసాన్ని ఎలా పంచుకోవాలనే విషయాన్ని కూడా చర్చించనున్నాము. మీరేమి చెబుతారు మరియు అదెలా పనిచేయనుంది? దాని తర్వాత, ఏమి జరుగుతుందో మీకు తెలుసా. ఎవరైనా మధ్యలో మాని వేస్తే లేక ఎవరైనా "నేనంత దూరం వెళ్ళడానికి ఇష్టము లేదని" చెప్పేవారి విషయము ఏమి చెయ్యాలనే వాటిని వచ్చేవారం తెలుసుకుందాము. ఇలాంటి పరిస్థితులను ఎలా అధిగమిస్తారు.

కనుక, ప్రియులారా, "నేను ఇతరులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తాను. వారిని కలుసుకుని బైబిలులో శిష్యులుగా చేయుటవలన వారు తమను తాము మార్చుకొనే విషయాలను చేయడానికి ప్రయత్నిస్తానని

అప్పుడు వారు కూడా ఏదో ఒక సమయములో ఇతరులకు ఇలా చేయుట ప్రారంభిస్తారని" చెబుతూ ప్రభువైన యేసుకు లోబడటానికి నిర్ణయించుకున్నప్పుడు నీవు ఎదుర్కునే నిజమైన అంశములను చర్చిస్తున్నాము.

ఇదును బట్టి మీరానందిస్తున్నారని మరియు మీరు గొప్ప పని చేయులాగున దేవుడిది ఉపయోగించుకుంటాడని ఆసిస్తున్నాను. కనుక, మరలా, వచ్చేవారం తిరిగి కార్యక్రమమును చూడమని ఆహ్వానిస్తున్నాను. మేము రెండవ భాగము గురించి మాట్లాడనున్నాము. శిష్యరికంలో బైబిలు స్థాన మేమిటి? కనుక తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**